TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440



RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 79 9- 6 - 2024 ఆదివారం పేజీలు : 6 వెల.4/-

## రామోజీరావు వ్యక్తి కాదు...వ్యవస్థ

- ధర్మానికి కట్టుబడి సమాజహితం కోసం అనునిత్యం పని చేశారు
- రామోజీరావు మరణం జీర్ణించుకోలేనిది : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు
- రామోజీరావు పార్థీవదేహానికి నివాళులర్పించిన చంద్రబాబు దంపతులు

మన సాక్షి గొంతుక /అమరావతి


యుగపురుషుడిలా వెలిగిన రామోజీరావు మరణం జీర్ణించుకోలేనిదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సమాజ హితం కోసం అనునిత్యం కష్టపడ్డ వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. హైదరాబాద్ లోని ఫిల్మ్ సిటీలో రామోజీరావు పార్థీవదేహానికి పూలమాల వేసి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి నివాళులర్పించారు. రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....'రామోజీరావు మృతి బాధాకరం. రామోజీరావు నాకు 40 ఏళ్లుగా సుపరిచితులు. అనునిత్యం తెలుగు జాతి కోసం, సమాజ హితం కోసం ఆయన కృషి చేశారు. మామూలు గ్రామంలో జన్మించిన ఆయన అసాధారణ విజయాలు సాధించారు...వ్యవస్థలను నిర్మించారు. మార్గదర్శి, ఈనాడు, ఈటీవీ వంటి సంస్థలతో ప్రజలకు చేరువయ్యారు. ఏ ఇంట్లోనైనా నిద్ర లేవగానే ఈనాడు చదవితేనే బయటకు వస్తారు. ప్రజల్ని చైతన్య పరచడానికి రాజీలేని పోరాటం చేశారు. తాను చెప్పినట్లుగానే రామోజీరావు ధర్మం వైపు నిలబడి మంచి కోసం పని చేశారు. చనిపోయే వరకు అనునిత్యం పని చేసి...పనిలో ఉండగా చనిపోతేనే ఆనందంగా ఉంటుందని కోరుకున్న వ్యక్తి ఆయన. రామోజీరావు స్థాపించిన ఈనాడు, ఈటీవీ, ఇతర సంస్థలు ఎప్పటికీ శాశ్వతంగా ఉంటాయి. మీడియా రంగంలోనే కాకుండా చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవలు అందించారు. దేశంలోనే అత్యున్నత ప్రమానాలతో రామోజీ ఫిల్మ్ సిటీని నిర్మించారు. ఫిల్మ్ సిటీ వల్ల హైదరాబాద్ లో టూరిజం పెరిగి రాష్ట్రానికి ఆదాయం వచ్చింది. అలాంటి ఆలోచనలు చేసిన మహావ్యక్తి దూరమవ్వడం బాధాకరం. తెలుగుజాతి వెలుగు రామోజీరావు. తెలుగుజాతి గుండెల్లో ఆయన చిరస్థాయిగా ఉంటారు. రామోజీరావు లేకపోయినా ఆయన రగిల్చిన స్ఫూర్తి అందరిలో ఉంటుంది. అనేక సందర్భాల్లో రామోజీరావుతో చర్చించి నేను నిర్ణయాలు తీసుకున్నాను" అని చంద్రబాబు నాయుడు కొనియాడారు.











ఆశావాహుల్లో హుషార్

## సీఎం రేవంత్ ఢిల్లీ టూర్

- అధిష్టానంతో మంతనాలు
- మంత్రి పదవుల కేటాయింపు, పీసీసీ అధ్యక్ష పదవిపై సమాలోచనలు
- అప్పుడే పైరవీలు షురూ చేసిన సీనియర్లు
- జాబితా సిద్ధం చేసుకున్న రేవంత్ రెడ్డి
- లోక్‌సభ ఎన్నికల ఓట్లు సరళి పరిగణనలోకి
- స్థానిక సంస్థల ఎన్నికలపైనా దృష్టి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ పీఠాన్ని అధిరోహించిన తర్వాత మూడు నెలలకే ఎన్నికల కోడ్ రావడంతో ఇటు మంత్రివర్గ విస్తరణ, అటు నామినేట్ పదవుల పంపకం జరగలేదు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రేవంత్ పాలనపై కేంద్రీకరించారు. ఇందులో భాగంగా సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ప్రక్షాళనకు దృష్టి సారించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా నిరూపించుకోవలంటే పార్టీలో కూడా ప్రక్షాళన జరగాలి. ఇప్పటికే కొంత మంది సీనియర్లు మంత్రి పదవులు, పీసీసీ అధ్యక్ష పదవి, నామినేట్ పదవుల కోసం అధిష్ఠానం వద్ద పైరవీలు చేస్తున్నారు. అలాగే ఎన్నికల సమయంలో కూడా కొందరికి పదవులు ఇస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రేవంత్ ఒక జాబితా రెడీ చేసుకోగా.. అధిష్ఠానం వద్ద కూడా మరో జాబితా ఉందని తెలుస్తోంది. దీనిపై హై కమాండ్ సూచన మేరకు ఎవరెవరికి మంత్రి పదవులు, పార్టీ పదవులు, కార్పొరేట్ పదవులు ఇవ్వాలో నిర్ణయించనున్నారు.

### అధిష్టానంతో చర్చలు..

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం, తాజా రాజకీయ పరిణామాలు, ఇంతర అంశాలపై అధిష్ఠానంతో చర్చిస్తారు. సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే సోనియాతో భేటీ అవుతారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలతో కూడా సమావేశమవుతారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవులపై చర్చిస్తారు.

### పీసీసీ పదవి...

ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి వద్ద పీసీసీ అధ్యక్ష పదవి కూడా ఉంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణా స్వీకారం అయిన వెంటనే పీసీసీ అధ్యక్ష పదవి వేరే వారికి కట్టబెడతారని అనుకున్నారు. ఇంతలో లోక్‌సభ ఎన్నికలు రావడంతో పీసీసీ పదవి రేవంత్ రెడ్డి దగ్గర ఉండిపోయింది. ఇప్పుడు పీసీసీ పదవి వేరే వారికి ఇవ్వనున్నారు. పీసీసీ పదవికి ఆశావాహుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. అధిష్ఠానం దగ్గర కొంత మంది పేర్లు పరిశీలన ఉండగా, సీఎం రేవంత్ రెడ్డి కూడా కొంత మంది పేర్లు అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలమైన వారికి పీసీసీ పదవి ఇప్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

### పీసీసీ పదవి కోసం పైరవీలు

రేవంత్ రెడ్డి సర్కార్‌లో మంత్రివర్గంలో చోటు దక్కని సీనియర్లు పీసీసీ అధ్యక్ష పదవిపై కన్ను వేసి అటు అధిష్టానం వద్ద ఇటు ముఖ్యమంత్రి వద్ద పైరవీలు సాగిస్తున్నారు.

### ఎన్నికల్లో మెజార్టీ పరిగణన

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ మెజార్టీ పరిగణనలోకి తీసుకుని పదవులు ఇచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతుంది. అవకాశం ఉన్న మంత్రి పదవులు ఇవ్వగా, మరికొందరికి కార్పొరేషన్ పదవులు ఇస్తారు. శాసనసభ ఎన్నికల సమయంలో కొందరిని బుజ్జగించడం కోసం పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్ రెడ్డి కార్పొరేషన్ పదవులు ఇవ్వడానికి హామీలు కూడా ఇచ్చారు. వీటి అన్నింటిని పరిగణనలోకి తీసుకుని పదవులు పంచే అవకాశం ఉంది.

### స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా...

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కూడా కొందరికి కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం ఉందని వాదనలు వినిపిస్తున్నాయి.

## జమ్మూకశ్మీర్‌లో కొత్త శకం

- అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు శ్రీకారం
- పార్టీల రిజిస్ట్రేషన్లకు ఈసీ ఆహ్వానం
- శీతాకాలం ప్రవేశానికి ముందే ఎన్నికలు



దేశంలో లోక్‌సభ ఎన్నికలు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పర్వం ముగియడంతో కేంద్ర ఎన్నికల సంఘం జమ్మూకశ్మీలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను ఈసీ ఇప్పటికే అధికారకంగా ప్రారంభించింది. ఈ క్రమంలో రిజిస్టర్ లేని పార్టీలు గుర్తుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, వాటిని స్వీకరించి ఆమోదించేందుకు ఈసీ నిర్ణయించినట్లు సెక్రటరీ జయదేబ్ లాహిరి తెలిపారు.

### 2014లో చివరి ఎన్నికలు

2014లో జమ్మూ కాశ్మీర్‌లో చివరిసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో జేపీ, పీడీపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ముఫ్తీ మహ్మద్ సయీద్ సీఎం అయ్యారు. 2016లో సీఎం ముఫ్తీ మహ్మద్ సయీద్ మరణానంతరం ఆయన కుమార్తె మెహబూబా ముఫ్తీ సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు.

- 2019 జూన్ 18న బీజేపీ మద్దతు ఉపసంహరించుకోవడంతో మెహబూబా ముఫ్తీ సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో రాష్ట్రపతి పాలన విధించారు. 2019 ఆగష్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370, ఆర్టికల్ 35Aని రద్దు చేశారు. అనంతరం ఆగస్టు 5, 2019న జమ్మూకశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించారు.
- ఈ కేంద్రపాలిత ప్రాంతం లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలో ఉంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్ లో 58.58 శాతం ఓటింగ్ నమోదైంది, కశ్మీర్ లోయలోని లోక్‌సభ స్థానాల్లో 51.05 శాతం ఓటర్లు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు., ఇది దాదాపు నాలుగు దశాబ్దాలలో అత్యధికం.

## నేడు గ్రూప్ 1 ప్రిలిమ్స్

- నిమిషం ఆలస్యమైనా ఇంటికే
- అన్ని ఏర్పాట్లు చేసిన టీపీఎస్సీ
- మొత్తం 563 పోస్టులు
- తెలంగాణ వ్యాప్తంగా 897 పరీక్షా కేంద్రాలు
- పరీక్ష రాయనున్న 4 లక్షలకుపైగా అభ్యర్థులు

### ఒక్క నిమిషం కండిషన్ అమలు



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షనిర్వహణకు సర్వం సిద్ధం చేసింది. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరగనుంది. దీనికోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అభ్యర్థులు ఉదయం 10 గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పది తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని పేర్కొన్నారు. మొత్తం 897 పరీక్ష కేంద్రాల్లో 4.03 లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు.

### అభ్యర్థులకు సూచనలు

- పరీక్షా కేంద్రాల వద్దకు అభ్యర్థులు బూట్లు ధరించి రావద్దు. చప్పల్స్ మాత్రమే వేసుకోవాలి.
- బయోమెట్రిక్ వేలిముద్ర వివరాల రికార్డింగ్ ఉన్న క్రమంలో అభ్యర్థులు తమ వేళ్లపై మెహెందీ లేదా ఏదైనా ఇతర ప్రింటెడ్ రంగులు ఉండకుండా చూసుకోవాలి.
- కాలిక్యులేటర్‌లు, పేజర్‌లు, సెల్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, గడియారాలు తీసుకురావడం నిషేధం
- లాంగ్ బుక్‌లు, లాంగ్ టేబుల్‌లు, వాలెట్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లు, ఆభరణాలు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు తీసుకురావద్దు.
- ఐడీకార్డు, హాల్ టిక్కెట్ తప్పనిసరిగా తెచ్చుకోవాలి. హాల్ టికెట్ ఫోటో సరిగా లేకుంటే మరొక ఫోటో తెచ్చుకోవాలి.
- ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు

ఇది ఇలా ఉంటే గ్రూప్ 1 సర్వీస్‌లోని 563 పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ విడుదలైంది. దీనిలో డిప్యూటీ కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, జిల్లా పంచాయితీ రాజ్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ వంటి పోస్టులున్నాయి..

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో మర్యాద పూర్వక భేటీ





**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లాబచ్చన్నపేట పట్టభద్రుల ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న గెలుపు చరిత్రాత్మకం అని, తీన్మార్ మల్లన్న ను హైదరాబాద్ లోని అయన కార్యాలయం లో తీన్మార్ మల్లన్న అనుచరుడు, తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం ఎమ్మెల్సీ గా గెలిచిన తీన్మార్ మల్లన్నను శాలువా తో సన్మానించడం జరిగింది,అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, తీన్మార్ మల్లన్న నిత్యం ప్రజల సమస్యలే ఎజెండా గా కొట్లాడుతూ అనేక అక్రమ కేసులను ఎదుర్కొని జైలుకు సైతం వెళ్లాడని, ప్రజా నేత గా నేడు మల్లన్న విజయం సాధించడం మంచి పరిణామం అని,తీన్మార్ మల్లన్న కు ఓటు వేసిన ప్రతి పట్టభద్రునికి ధన్యవాదాలు అని అయన అన్నారు.. కార్యక్రమం లో తీన్మార్ మల్లన్న టీం ములుగు జిల్లా ఇంచార్జి అచ్చునూరి కిషన్ తదితరులు ఉన్నారు.

## నూతనంగా ఎన్నికోబడిన మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు

**మర్యాదపూర్వ కలిసిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

హైదరాబాద్ నగరంలో నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు క్రీడా ప్రేమికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది పేద క్రీడాకారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన కబడ్డీ లెజెండ్ పెద్దలు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారిని వారి సొంత నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది... వారు మాట్లాడుతూ క్రీడాకారులకు ఎల్లవేళలా నా సహకారాలు ఉంటాయని తెలియజేశారు....ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా నూతన ఎన్నికైన గాడిపెల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి తోట సురేష్,కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని సన్మానించారు... అలాగే ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు మట్ట సైదులు కోశాధికారి జలగం నరేందర్ గౌడ్ , జూయింట్ సెక్రటరీ చంద్రభాను, జూయింట్ సెక్రటరీ కృష్ణమూర్తి, జూయింట్ సెక్రటరీ పిడుగు మరళి, వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ మహబూబాబాద్ జిల్లా ఇ. సి మెంబర్ గుంటోజు శరత్ చారి,మహబూబాబాద్ జిల్లా సభ్యులు ఇరుగు మధు, వీరన్న, రామస్వామి తదితరులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు...

## రామోజీరావు వల్లనే మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు

**రామోజీరావు మృతికి సంతాపం తెలిపిన ఖమ్మం కాంగ్రెస్ పార్టీ యువ జన నాయకులు , మంగీలాల్ చౌవాన్**

**మన సాక్షి గొంతుక/తెలంగాణ బ్యూరో**

రామోజీరావు మృతి పట్ల ఖమ్మం నేత, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం యువజన నాయకులు మంగీలా చౌవాన్ సంతాపం ప్రకటించారు. రామోజీరావు మరణం మీడియా, సినీ రంగానికి తీరని లోటని ఆయన అన్నారు. మీడియా, చలనచిత్రాల రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని మంగీలా చౌవాల్ కొనియాడారు. సినీ నిర్మాతగా, మీడియా సంస్థల అధినేతగా, విద్యావేత్తగా రామోజీరావు అనేక సేవలు అందించారని, ఆయన మరణం విచారకరమన్నారు. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొొచ్చిన దూరదృష్టి గల వ్యక్తి రామోజీరావు అని అన్నారు. సినిమా, పాత్రికేయ రంగానికి విశేష కృషి చేశారని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మంగీలా చౌవాల్ ప్రకటించారు..

## అలుపెరుగని అక్షర యోధుడు రామోజీరావు..

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు "తుమ్మల యుగంధర్ "**
**- ఈనాడు చైర్మన్ రామోజీకి కాంగ్రెస్ నివాళులు**
**- అక్షర యాత్రికులకు ఆదర్శమని ప్రశంస**




**మన సాక్షి గొంతుక /జూన్ 08(తెలంగాణ బ్యూరో**

సాధారణ వ్యక్తిగా జీవితాన్ని మొదలుపెట్టి అక్షర యోధుడిగా అలుపెరుగని యాత్ర చేసి చరిత్ర సృష్టించిన యోధుడు ఈనాడు గ్రూప్స్ చైర్మన్ రామోజీరావు.. అని తుమ్మల యుగంధర్ కొనియాడారు. దివంగతులైన రామోజీరావుకు ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 70వ దశకంలో ఒక ఆదర్శంతో పత్రికను స్థాపించిన రామోజీరావు ఎన్ని విమర్శలు వచ్చినా ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని వీడకుండా పత్రికను ఆదర్శవంతంగా ముందుకు నడిపారని కొనియాడారు. కొందరు రాజకీయ నాయకులకు నచ్చిన నచ్చకపోయినా ఆయన తన పంథా వీడకుండా ముందుకు సాగర్ అన్నారు. ఈనాడు తో పాటు ఈటీవీ గ్రూపుల సంస్థ చైర్మన్ గా, మార్గదర్శి, ప్రియా పచ్చళ్ళు వంటివి వెలుగులోకి తెచ్చిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని ప్రశంసించారు. అలాంటి పత్రిక దిగ్గజం ఈ రోజున కన్నుమూయడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. ఆ భగవంతుడు రామోజీ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఎక్కడ ఉన్న ఆయన ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నట్లు వివరించారు.

## ఆపదలో ఉన్న వారికి నేనున్నా అంటూ...

**సహాయాన్ని అందిస్తున్న "పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్"**






**రాజంపేట 8 జూన్ (మన సాక్షి గొంతుక)**

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం వరదయ్య పల్లిలో నివసిస్తున్న పందెపాటి నరసింహులను విధివంకరించి ఒక కాలు పోగొట్టుకున్న ఆయనకు, జీవన ఉపాధి లేక ఇంట్లో సంపాదించే పెట్టే వారు లేక, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆయనకు "పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్" యొక్క చైర్మన్లు పసుపులేటి పవన్ కుమార్ మరియు పసుపులేటి నాగేందర్ లు విషయం తెలుసుకున్న వెంటనే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నరసింహులు ఇంటికి వెళ్లి, "పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్" ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా ఆర్థిక సహాయం అందుకున్న నరసింహులు, పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ లకు ధన్యవాదాలు తెలుపుతూ... ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మాలాంటి వారికి, ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో, సురేష్, విశ్వనాథ్, పెంచలయ్య, విజయ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## జాన్ మార్క్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న "రుద్రయోగి"






**ఉప్పల్ 8 జూన్ (మన సాక్షి గొంతుక)**

ఏబిఆర్. స్టార్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నూతన దర్శకుడు జాన్ మార్క్ దర్శకత్వంలో నూతనంగా నిర్మిస్తున్న, శ్రీ రాజరాజేశ్వర సమర్పణలో "రుద్రయోగి" చిత్రానికి నూతన చిత్ర నిర్మాత సంపత్ నిర్మిస్తుండగా. ఈరోజు ఏబీఆర్ స్టార్ట్ ప్రొడక్షన్ స్టూడియోలో, పూజా కార్యక్రమం నిర్వహించి, రుద్రయోగి సినిమా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాచకొండ పోలీస్ కమిషనర్ రేట్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, 24 టీవీ సీఈఓ మహమ్మద్ ఆసిఫ్ పాషా, వంశీ హెూలీ స్టిక్ సెంటర్ చైర్మన్ వంశీ కృష్ణ, సినీనటి శాంతి ప్రియ ఈ కార్యక్రమంలో పాల్గొని పోస్టర్ను ఆవిష్కరించారు.దర్శకుడు జాన్ మార్క్ మాట్లాడుతూ... నా మీద నమ్మకంతో, నూతన నటీనటులతో నిర్మించడానికి ముందుకొచ్చినందుకు నిర్మాత తిప్పని సంపత్ కుమార్ కు ముందుగా ధన్యవాదాలు తెలుపుతూ... ఇదివరకు వచ్చిన హర్రర్ సినిమాల కంటే, ఇది భిన్నమైన కోణంలో కథ నడుస్తుందని, త్వరలో తెరకెక్కుతున్న ఈ చిత్రాని ప్రేక్షకులు ఆదరిస్తారని, ఈ సినిమా షూటింగు ఒకటే షెడ్యూల్లో పూర్తిచేసుకుని, అక్టోబరులో విడుదల చేయాలని అనుకుంటున్నామని ఆయన అన్నారు...ఈ చిత్రంలో వెండితెరకు నూతనంగా పరిచయమవుతున్న హీరో భరత్ రెడ్డి, హీరోయిన్ మానస, నటిస్తున్న ఈ చిత్రానికి కథనం సందీప్ అందించగా, కో డైరెక్టర్ గా హేమంత్ కుమార్, సంగీత దర్శకుడు శ్యామ్ దల్లీ, కొరియోగ్రాఫర్ ఇస్మాయిల్, డిజైనర్ కార్తికేయ పనిచేస్తున్నారని ఆయన అన్నారు.

## పాఠశాలపైన వెంటనే చర్యలు తీసుకోవాలి



**మన సాక్షి గొంతుక జూన్ 08 (చెన్నూర్)**

మంచిర్యాల జిల్లా కేంద్రం లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న , ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా,కమర్షియల్ బిల్డింగ్ లో విద్య బోధన,ఆటస్థలం లేదు,సెట్బ్యాక్ లేదు,ఫైర్ సేఫ్టీ లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లు గా పాఠశాల ను నడిపిస్తున్నారు అని అన్నారు.ఇలాంటి పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారిని కోరడం జరిగింది.లేనియెడల ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి,జుమ్మిడి గోపాల్ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్కే సల్మాన్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,పురెల్ల నితీష్ కుమార్ నేషనల్ లిస్టు స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.



గెలుపు సంబరాలు జరుపుకుంటున్న ఎంపీటీసీ మసూద్

## కాం[గ్రెస్ గెలుపు సంబరాలు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లాబచ్చన్నపేట మండలం లోని ఆలింపురం గ్రామంలో ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికలలో ఎంపీగా చామాల కిరణ్ కుమార్ రెడ్డి నీ మన గ్రామంలో 234 ఓట్లు మెజారిటీగా అదేవిధంగా బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గం రెండు లక్షల ఇరవై వేల పైచిలుకు మెజారిటీతో గెలవడంతో నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పరిధిలో తీన్మార్ మల్లన్న గెలవడంతో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాకాల కర్ణాకర్, ఉపాధ్యక్షులు పాపయ్య, యాదగిరి, ప్రధాన కార్యదర్శి నాగోల్ మీరా, సీనియర్ నాయకులు పెదపాటి కరుణాకర్ రెడ్డి, మంతాపురి రాములు, ఎండి నజీర్, పరమేష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పారుపల్లి సంపత్, నాయకులు శీను, గుంశాలు భాస్కర్ రెడ్డి ,రాజు రెడ్డి, ఎండి వసీం, శాంతయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా సేవకుడి జన్మదిన వేడుకలు...






మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల, కేంద్రంలో వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రము వద్ద ఫౌండేషన్ సభ్యులు,నాయకులు, ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రయాణికులకు, ప్రజలకు చల్లని మజ్జిగ, పండ్ల రసాలనుఅందించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ సేవలు మరువలేనివని అందులో నూకల భాస్కర్ రెడ్డి చైర్మన్ నరేష్ తో కలిసి ప్రజాసేవలో భాగస్వామ్యం అవుతూ, ప్రజా సేవే లక్ష్యంగా వెళుతున్న నూకల భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా శు భాకాంక్షలుతెలియజేస్తున్నామన్నారు .వారు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుని వేడుకుంటున్నట్లుగా తెలియజేశారు. కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల నర్సి రెడ్డి, మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లా సందీప్, సద్ది సోమిరెడ్డి,దిడిగె రమేష్, షబ్బీర్, జంగిటి సిద్దులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కిషన్, వేముల గణేష్, కర్రె నరేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చూస్తాం

- ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి దంపతులు
- మల్లాపూర్ తండాలో వాటర్ ఫిల్టర్ ప్రారంభం



మన సాక్షి గొంతుక కొత్తూరు ప్రతినిధి:-

గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చూస్తాం అని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి దంపతులు కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలో ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ఫిల్టర్ ను శుక్రవారం ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి దంపతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..మంచినీటి సమస్య రాకుండా ఉండడానికి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రవి నాయక్,రాందాస్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ లు దశరథ్ నాయక్,నర్సింహారెడ్డి, జయేందర్ రెడ్డి,పాపిరెడ్డి, దయానంద రెడ్డి,రాములు గౌడ్,దయ్యాల మల్లేష్,బోగుల రాజు,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,దయ్యాల పాండు,రాజు గౌడ్,శివరాజ్,నరేందర్, తులసి రామ్ నాయక్,రాములు నాయక్,నారాయణ నాయక్, లక్ష్మణ్,దేవుడు, పాండు నాయక్,జగన్ నాయక్,మాత్యా నాయక్, నరసింహ,రమేష్, కిషన్,బీమా, రాము,దేవేందర్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి ని పరామర్శించిన మండల వివిధ పార్టీల నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ జూన్ 8

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని కప్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు ముశ్రీఫా ఆశన్న గారికి వారం రోజుల క్రితం స్ట్రోక్ వచ్చి హైదరాబాద్ లో నిమ్స్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకొని డిచ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సందర్భంగా ఈరోజు మండల నాయకులు అందరం పార్టీలకు అతీతంగా అన్నను పరామర్శించి ఆరోగ్యం పరంగా జాగ్రత్తగా ఉండాలని మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో. మాజీ జెడ్పిటిసి జంగాల వెంకటయ్య. మాజీ ఎంపిటిసి కుందేటి కిష్టయ్య. సీనియర్ నాయకులు మల్కన. మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య. గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుమ్మడాల చెన్నప్ప. కొండాపూర్ చెన్నప్ప. హస్నాబాద్ వెంకటయ్య. వెన్నచెడ్ అజిలయ్య. ముశ్రీపాఏ నర్సింలు. రంగారెడ్డిపల్లి వివేకనంద. సల్కర్ పేట్ నాగరాజు. వెంకటయ్య. మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాచనపల్లి గ్రామం లో బడిబాట కార్యక్రమం

మన సాక్షి గొంతుక జూన్ 08 (చెన్నూర్)

చెన్నూరు మండలం కాచనపల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా చెన్నూరు మండలం కిష్టంపేట సెక్టర్ కాచనపల్లి సెంటర్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీచర్ పి రమాదేవి మాట్లాడుతూ గ్రామంలోని మూడు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ సెంటర్లకు పంపించాలని,దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కావడానికి దోహదం చేసిన వారు అవుతున్నామని అంతేకాక అంగన్వాడి సెంటర్లో ప్రి స్కూలు ప్రి విద్యాతో పాటు భోజనం కూడా పెడతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నర్సమ్మ ఎస్ హెచ్ ఎ లావణ్య మరియు బాలింతలు పిల్లలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేయూత

మన సాక్షి గొంతుక జూన్ 08 (చెన్నూర్)

చెన్నూర్ మండలంలోని వెంకంపేట గ్రామంలో మోతె రాజక్క అనారోగ్యం కారణంగా గత పది రోజుల క్రితం మరణించింది వారి కుటుంబాన్ని శనివారం రోజున పరామర్శించి మృతురాలు పెద్ద కర్మకు 25 కేజీలా బియ్యం మరియు 5 లీటర్ల ఆయిల్ వారికుటుంబ సభ్యులకు అందించారు.ఈ యొక్క కార్యక్రమం లో చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాజేందర్ మరియు నాయకులు రాజిరెడ్డి,శేఖర్ రెడ్డి,కేశవ రెడ్డి,సతీష్ రెడ్డి,బాలయ్య,రాజసమ్మయ్య,దుర్గం బొందయ్య,సమ్మయ్య,పసుల రాజసమ్మయ్య,మేడ రాజు,అనిల్,మోతె రాజు,రాజయ్య,ఎడపల్లి రాజు,దుర్గం రాజబాపు,దుర్గం రవి,జాడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## హస్తినకు బయలుదేరిన షాద్ నగర్ బిజెపి నేతలు




మన సాక్షి గొంతుక షాద్ నగర్ ప్రతి నిధి:-

ముచ్చటగా మూడోసారి ప్రపంచ నేత నరేంద్ర మోడీ మూడవసారి పట్టాభిషేకానికి షాద్ నగర్ నుండి బయలుదేరిన షాద్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ పార్లమెంట్ కో కన్వీనర్ నరసింహ గౌడ్ యువ మోర్చా రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్ మరియు రిషికేష్ పట్టాభిషేకాన్ని తిలకించడానికి ఢిల్లీకి బయలుదేరారు.



నల్గొండ,వరంగల్,ఖమ్మం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జనగామ మండల పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భక్కి లింగం తదితరులు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

# ప్రభుత్వ శాఖాల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

**- వికలాంగుల చట్టాలు అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం.**
**- నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమం**
**- జులై 14,15 తేదీల్లో రంగారెడ్డి 3వ జిల్లా మహాసభలు**

మన సాక్షి గొంతుక /షాద్ నగర్

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ%శీ% విఫలం చెందిందని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని NPRD జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగ రెడ్డి హెచ్చరించారు . ఈ రోజు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ర చేవెళ్ల డివిజన్ కమిటీ సమావేశం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 8 ఏండ్లు అవుతున్న నేటికీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యలకు ఎందుకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఉందని, దాన్ని అమలు చేయడం లేదన్నారు, మెంటల్ హెల్త్ కేర్ చట్టం 2017 ను వెంటనే అమలు చేసి ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హోమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నేషనల్ ట్రస్ట్ ప్రకారం అంటీజం, సెరిబ్రల్ పాల్సి, వైకాల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.2016 %ౖాణ%, నేషనల్ ట్రస్ట్ లకు చీఫ్ కమిషనర్స్ నియమించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు.2011నుండి వికలాంగుల పెన్షన్ కేవలం 300 రూపాయలే ఇస్తున్నారని, నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లగ్ పోస్తులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

**జూలై 23,24 తేదీల్లో జిల్లా తృతీయ మహాసభలు**







జూలై 14,15 తేదీల్లో %చీూ=ణ% రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలు షాద్ నగర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని ,తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని అన్ని మండలాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు. మహాసభల్లో జిల్లాలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.స్వయం ఉపాధి కోసం నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సహాయక పరికరాలు వెంటనే పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు

NPRD చేవెళ్ల డివిజన్ కమిటీ ఎన్నిక అధ్యక్షులు: బోడ శ్రీనివాస్
కార్యదర్శి: ఎర్రవల్లి నాగేష్

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి. జెర్కోని రాజు, కోశాదికారి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్ సహాయ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు చేకూరు శేఖర్ గౌడ్, నాయకురాలు ఆబ్బే సంతోష, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.ఎం.పి ల మీద ఎన్.ఎం.సి దాడులను ఆపాలి

**ఆర్.ఎం.పి,పి.ఎం.పి ల బ్రతుకు భరోసా నిరవధిక నిరాహార దీక్షకు తరలిన నర్మెట్ట మండల ఆర్.ఎం.పి లు**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఆర్.ఎం.పి ల మీద ఎన్.ఎం.సి దాడులకు నిరసనగా 3వ రోజు జనగామ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్ష శిభిరంలో నర్మెట్ట మండల ఆర్.ఎం.పి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్.ఎం.పి,పి.ఎం.పి మీద ఎన్.ఎం.సి దాడులను ఆపాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మేము పనిచేస్తున్నాం అని,ఏండ్ల నుండి వృత్తిని నమ్ముకొని ప్రజలకు సేవ చేస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేయవద్దు అన్నారు.గతంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఆర్.ఎం.పి లకు ట్రైనింగ్ ఇచ్చారు అని అయన మరణానంతరం అది పెండింగ్ లో ఉండిపోయింది అని అన్నారు.428 జీవో ప్రకారం ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ లు ఇవ్వాలన్నారు.గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసునూరి సత్య నారాయణ,ప్రధాన కార్యదర్శి మంతెన రమేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ రామ కృష్ణ,నర్మేట్ట మండల అధ్యక్షులు బుశెట్టి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఎండీ షబ్బీర్,ఈసీ మెంబర్ ఎదునూరి రాజు,సకినాల పోశెట్టి,గుంటిపల్లి రాజు,రామకృష్ణ,రవీందర్, కోటేశ్వర్,కృష్ణ మూర్తి, పాండురంగం,శ్రీనివాస్, రమేష్,యాట క్రాంతి కుమార్, రమేష్,కుమార్,చందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ,వ్యక్తిగత ఆర్థిక సహాయం

**అందించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్**



మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:

మండలంలోని అడవికేశ్వపూర్ గ్రామానికి చెందిన జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపల్లి అశోక్ తల్లి మల్లమ్మ ఇటీవల మరణించారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత గృహానికి వెళ్లి అశోక్ ను పరామర్శించి రూ.5 వేలు రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బన్సిలాల్ నాయక్,మండల కాంగ్రెస్ సెక్రటరీ, మాజీ సర్పంచ్ నరేందర్ యాదవ్, మాజీ మండల అద్యక్షుడు మహేందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు బాణోతు భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సౌరబ్ మధు గుప్త, యానాల సిద్దారెడ్డి, చంద్రయ్య,యూత్ నాయకులు బత్తిని నిఖిల్,రమేష్,ఉదయ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపుతో తమ్మడపల్లిలో సంబరాలు

**-మిఠాయిలు పంచి టపాసులు కాల్చిన కాంగ్రెస్ కార్యకర్తలు**
**- ప్రజా పాలనకే పట్టం కట్టిన ప్రజలు.**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

ప్రజా పాలనకే పట్టం కట్టిన ప్రజలు ఎన్నికలు ఏదైనా కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం అని , తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు మట్టి బాల్ రాజ్ అన్నారు. ఇటీవల ఎంపీ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడంతో అలాగే ఉమ్మడి వరంగల్,నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘనవిజయం సాధించడంతో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసిటపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి గా చామల కిరణ్ కుమార్ ని , ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు గెలిపించిన, గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు, ఓటర్ మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ విజయం వచ్చేలా అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట శ్రీనివాస్, బోడిగం లింగారెడ్డి, స్థానిక రాజు,అంబసాని కుమార్, సిద్దయ్య, మధుసూదన్రెడ్డి,సిద్దయ్య,ప్రభాకర్ ,చందు ,రాజయ్య, నాగరాజు, పయ్యావుల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అకుంఠిత దీక్షాపరుడు ,అక్షరాన్ని ఆయుధంగా మలచి సమాజానికి మేలుచేసినవాడు రామోజీ

**పాతూరి వెంకట రావు, అధ్యక్షులు కమ్మ సేవా సమితి**



మన సాక్షి గొంతుక/ షాద్ నగర్ ప్రతినిధి:- రామోజీ రావు గారి అకాల మరణం సందర్భంగా ఎంపీ శేషయ్య నగర్ లో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమ్మ సేవా సమితి అధ్యక్షుడు పాతూరి వెంకట రావు మాట్లాడుతూ. ఈనాడు అనగానే గుర్తుకొచ్చే పేరు రామోజీ రావు గారు, ఈ రోజు ఆయన లేడు అనే నిజం జీర్ణించుకోలేక పోతున్నాము. అకుంఠిత దీక్షాపరుడు , అక్షరాన్ని ఆయుధంగా మలచి సమాజానికి మేలుచేసినవాడు, రామోజీ ఫిలింసంస్థ, ఈ టీవీలు, ప్రియ పచ్చళ్ళు, మార్గదర్శి, సోలార్ పవర్, విండ్ పవర్ మొదలగు వివిధ సంస్థల అధినేత, నిర్మాత, ఎంతో మందికి జీవనోపాధి కల్పించిన వ్యక్తి చెరుకూరి రామోజీ రావు గారు అనిఅన్నారు. ఆయన హఠాన్మరణం జీర్ణించుకోలేని నిజం. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ , వారి ఆత్మకు శాంతి కలగాలని ,పుణ్యలోక ప్రాప్తి కలగాలని ఆ సర్వేశ్వరున్ని కోరుకుంటూనాన్నను అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి అడ్వైజర్ గుదే వసంత రావు, కార్యదర్శి మలినేని సాంబశివ రావు, సభ్యులు పాతూరి సత్యనారాయణ, మలినేని శ్రీనివాస రావు, బండారు పల్లి నాగేశ్వర్ రావు, మాక్కపాటి మల్లేశ్వర రావు, శివ మోహన్ రావు, కిలారు సాంబయ్య, సుబ్బారావు, జామకాయల శ్రీను, కుకుట్ల సత్యనారాయణ, గుదే మనీష్, నువ్వుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రామోజీ రావు మృతి కి రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సంతాపం

**– ఘనంగా నివాళులర్పించిన రాజేంద్రనగర్ జర్నలిస్టులు**

మన సాక్షి గొంతుక /శంషాబాద్

పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహానీయుడు రామోజీరావు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో అరాంఘర్ చౌరస్తాలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరని లోటు. ప్రజా పక్షపాతిగా, జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతతో పని చేసిన రామోజీ నేటి తరానికి మార్గదర్శి. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటునని తెలిపారు.రామోజీ అస్తమయంపై వారి కుటుంబ సభ్యులకు, సానుభూతిని తెలియజేశారు.రామోజీరావు సేవలను ఎప్పటికీ మర్చిపోలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ స్థానిక జర్నలిస్టులు కిరణ్, భుజంగ రెడ్డి, విజయ్, తిరుమలేష్, శివచరణ్ గౌడ్, నరసింహ, సతీష్, లక్ష్మణ్, పాల్గొన్నారు...

# డిజిటల్ సేవల యాదాద్రి!

**అమల్లోకి ఆన్‌లైన్ బుకింగ్ విధానం.. ఆర్జిత సేవలు, పూజా కైంకర్యాలు, గదుల బుకింగ్ ఆన్‌లైన్‌లో అందుబాటులోకి దేవస్థానం వెబ్ పోర్టల్**
**యూపీఐ ద్వారా కూడా పార్కింగ్ ఫీజు**
**ప్రసాద టోకెన్ల బాధ్యత సెంట్రల్ బ్యాంక్‌కు**
**త్వరలోనే కంప్యూటరైజ్డ్ రసీదులు సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్న దేవస్థానం**
**డిజిటల్ విధానంతో పెరిగిన ఆదాయం మేలో 18.90 కోట్ల రాబడి**



యాదాద్రి, జూన్ 8

పుణ్య క్షేత్రానికి పిల్లాపాపలతో కలిసి వెళ్లాక స్వామివారి దర్శనం కోసం క్యూలో నిల్చుని టికెట్లు తీసుకోవడం.. బ్రేక్ దర్శనానికో.. శ్రీఘ్రదర్శనానికో.. వత్రాలు, ఇతర పూజా కైంకర్యాలకో రద్దీని తట్టుకొని టికెట్లు సంపాదించడం ఎంత ప్రయాస? బస చేసేందుకు అప్పటికప్పుడు గదులు బుక్ చేసుకోవడమూ కష్టమే! మరి.. ఈ ఇబ్బందుల్లేకుండా ఎంచక్కా ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవలకు సంబంధించిన అన్నింటినీ ఆన్‌లైన్‌లో ముందుగానే బుకింగ్ చేసుకోగలిగితే? అది భక్తులకు ఎంత సౌకర్యవంతమో కదా! ఈ వ్యవ్యస్థే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో అమల్లోకొచ్చింది. భక్తుల సౌకర్యార్థం, అలాగే అవకతవకలను నివారించి ఆదాయాన్ని మరింత పెంచే ఉద్దేశంతో స్వామివారి ఆర్జిత సేవలను ఆన్‌లైన్‌లో అప్‌గ్రేడ్ చేసేందుకు ఆలయాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ బుకింగ్ సిస్టం (పీవోఎస)ను ఏర్పాటు చేశారు. వస్థానం భక్తుల కోసం దేవస్థానం వెబ్ పోర్టల్ (యాదాద్రి టెంపుల్. తెలంగాణ) ద్వారా ఆర్జితసేవలు, పూజా కైంకర్యాలు, గదులు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించింది. దేవస్థానంలో శాశ్వత పూజల నుంచి ఆర్జితసేవలు, తదితర సేవలన్నీ డిజిటల్‌మయం కానున్నాయి. ఫలితంగా భక్తులు ముందుగానే ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవలను బుకింగ్ చేసుకొని, ఎలాంటి ఆపసోపాలు పడకుండా హాయిగా దర్శనం చేసుకోవొచ్చు. కొండమీద వాహనాల పార్కింగ్‌కు సంబందించిన పార్కింగ్ ఫీజు రూ.500ను యూపీఐ విధానంలోనూ చెల్లించే విధంగా ఏర్పాటు చేశారు. ప్రసాదాల టోకెన్ల బాధ్యత సెంట్రల్ బ్యాంక్ అఫ ఇండియాకు అప్పగించారు. ఇటీవల కొండపైన ఉన్న శివాలయం పక్కన కొత్తగా ప్రసాదాల టికెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. అక్కడ త్వరలోనే ప్రసాదాలను కంప్యూటరైజ్డ్ రసీదుల ద్వారా విక్రయించనున్నారు.ఆలయానికొచ్చే భక్తులు ఆధ్యాత్మికత, ఆహ్లాద వాతావరణంలో గడిపేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. సాయంత్రం వేళల్లో ఆర్జిత సేవలు తిలకించేందుకు రూ.78 లక్షలతో ఎల్ఈడీ, డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. ప్రతి శుక్ర, శనివారాల్లో సాయంకాలం 5గంటల నుంచి 7గంటల వరకు సంగీత సాహిత్య నృత్య సభల నిర్వహణకు పర్మినెంట్ షెడ్‌ను ఏర్పాటుచేశారు. గతంలో దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్‌చైర్‌లో స్వామివారి దర్శనం చేసుకునేందుకు రూ.500 డిపాజిట్ చేయాల్సి ఉండేది. అయితే భక్తుల సౌకర్యార్థం డిపాజిట్ లేకుండానే ప్రోటోకాల్ కార్యాలయం నుంచి వీల్‌చైర్లు తీసుకెళ్లే అవకాశం కల్పించారు.

### పెరిగిన ఆదాయం

స్వామివారి చెంత సౌకర్యాలు మెరుగుపడటంతో భక్తుల రాక పెరగడం, ఫలితంగా దేవస్థాన ఆదాయమూ పెరిగింది. ఏప్రిల్ నెలలో మొత్తం రూ.15.64 కోట్ల ఆదాయం సమకూరగా, మే నెలలో రూ.18.90 కోట్ల ఆదాయం వచ్చింది. ఒక్క ప్రసాదాల విక్రయంతో ఏప్రిల్ నెలతో పోలిస్తే మే నెలలో రూ.1,74,63,580 అధికంగా ఆదాయం వచ్చిందంది. గదుల అద్దెల ద్వారా ఆదాయం రూ.24.37 లక్షల నుంచి రూ.43.52 లక్షలకు పెరిగింది. హుండీల రూ.2.33 లక్షల నుంచి రూ.3.92 లక్షలకు, సత్యనారాయణస్వామి వ్రతాల ద్వారా రూ.43.37 లక్షల నుంచి రూ.47.18 లక్షలకు, శీఘ్ర దర్శనం ద్వారా రూ.95,650 నుంచి రూ.1,84,300 వరకు, వీఐపీ దర్శనం(రూ.150) ద్వారా రూ.95,55,000 నుంచి రూ.2,22,90,000వరకు, బ్రేక్ దర్శనం (రూ.300) ద్వారా రూ.69.10 లక్షల నుంచి రూ.95.76 లక్షలకు, వరకు, ఆర్జిత సేవల ద్వారా రూ.1.13 కోట్ల నుంచి రూ.1.40 కోట్లకు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.3.05 కోట్ల నుంచి రూ.4.79 కోట్లకు, కళ్యాణకట్ట ద్వారా 22.28 లక్షల నుంచి రూ.32.31 లక్షలకు ఆదాయం పెగిగింది.

### డిజిటల్ సేవలను మెరుగుపరుస్తున్నాం

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం డిజిటల్ సేవలను మెరుగుపరుస్తున్నాం. స్వామివారికి సంబంధించిన అన్నిసేవలనూ ఆన్‌లైన్ చేస్తున్నాం. దేవస్థానం చేత క్యూఆర్‌కోడ్, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రసాదాలకు కంప్యూటరైజ్డ్ రసీదులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. మౌలిక సౌకర్యాలతో పాటు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దాతల సహకారంతో కొండపై భక్తుల కోసం తగిన సౌకర్యాలు కల్పిస్తున్నాం.


– ఎ.భాస్కర్‌రావు, ఈవో యాదగిరిగుట్ట



న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్ వద్ద రామోజీ గ్రూపు సంస్థల అధినేత (స్వర్గీయ) రామోజీరావు గారి చిత్రపటానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు అలుపెరుగని అక్షర యోధుడికి కన్నీటి నివాళులు అర్పించిన జాతీయ బీసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మరియు బీజేపీ నేతలు,తదితరులు పాల్గొన్నారు.
మన సాక్షి గొంతుక/న్యూఢిల్లీ:

# అక్రమాలు జరగలేదు..

**ఆ 1500 మంది మార్కులను సమీక్షిస్తాం: ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్**
**అడ్మిషన్ ప్రక్రియపై ఎలాంటి ప్రభావం పడదు**
**నీట్‌ను రద్దు చేయాలని విపక్షాల డిమాండ్**




న్యూఢిల్లీ, జూన్ 8: నీట్ పరీక్ష పేపర్ లీక్ కాలేదని నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ మరోసారి స్పష్టం చేశారు. దేశంలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశించడానికి నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)- యూజీ 2024 నిర్వహణలో అక్రమాలు జరిగాయని విద్యార్థుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే 67 మంది అభ్యర్థులు వంద శాతం మార్కులతో మొదటి ర్యాంక్ పొందారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుబోధ్ కుమార్ శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ పరీక్షకు సంబంధించి కేవలం ఆరు పరీక్షా కేంద్రాల్లోనే సమస్యలు తలెత్తినట్టు నిర్ధారణ అయ్యిందని చెప్పారు. విద్యార్థులకు కేటాయించిన గ్రేస్ మార్కుల గురించి సమీక్షిస్తున్నామని, అనుమానాస్పదంగా ఉన్న 1500 మంది విద్యార్థుల మార్కులను పునః పరిశీలించడానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. దాని నివేదిక అనంతరం తగిన చర్య తీసుకుంటామన్నారు.అయితే నీట్ ప్రవేశాల ప్రక్రియపై ఇది ఎలాంటి ప్రభావం చూపదని అన్నారు.

రాష్ట్రాన్ని నైరుతి పలుకరించినా... ఖమ్మం జిల్లాలో మాత్రం ఉలుకు, పలుకు లేదు. ఉరుములు లేవు, వర్షా ల జాడ అస్సలే లేదు. రాష్ట్రమంతటా వర్షా లు కుమ్మేస్తున్నా ఖమ్మంలో మాత్రం కారు మేఘాలు ఊరిస్తున్నాయి. వర్షా లు పడితే వ్యవసాయ పనులు ప్రారంభించ డానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. ఒక వైపు విత్తనాలు, మరోవైపు ఎరువులు అందుబాటులో ఉన్నాయి. కానీ, చినుకు జాడ లేక రైతులు దిగాలు చెందుతున్నారు.



తెలంగాణను పలకరించిన నైరుతి

# ఊరిస్తున్న మేఘాలు

- రాష్ట్రమంతటా భారీ వర్షా లు
- ఖమ్మం జిల్లాలో మాత్రం చినుకు జాడ లేదు
- అదునుకోసం రైతుల ఎదురుచూపులు
- సాగుకు 4.85 ఎకరాలను సిద్ధం చేసుకున్న రైతులు
- అందుబాటులో ఐదు లక్షల ప్యాకెట్ల పత్తి
- 71 వేల క్వింటాళ్ల వరి విత్తనాల సిద్ధం



ఖమ్మం జిల్లాలో నేటికీ వర్షాల జాడ లేదు. రాష్ట్రంలో నాలుగైదు రోజుల కిందట నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఆ ప్రభావం జిల్లాలో లేకపోవడంతో ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. ప్రతి రోజూ సాయంత్రం మేఘాలు ఊరించడం, చిరు జల్లు పడడం తప్ప వర్షాలు పడటం లేదు. భూములు పదునెక్కేలా ఒక్క వర్షం కూడా పడ లేదు. వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

**సాగుకు సిద్ధం చేసిన భూములు**

ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ కోసం భూములను రైతులు సిద్ధం చేశారు. ఈ ఏడాది వరి సాగుకు 2,83,943 ఎకరాలు, పత్తి సాగుకు 2,01,834 ఎకరాలు, మిర్చి సాగుకు 88,906 ఎకరాలు, మొక్కజొన్న సాగుకు 3,374 ఎకరాలు, కంది సాగుకు 1,005 ఎకరాలు, చెరుకు సాగుకు 2,432 ఎకరాలకు రైతులు రెడీగా ఉన్నారు. వరుణుడి కరుణ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

**విత్తనాలు కూడా సిద్ధం**

ఖరీఫ్ నిమిత్తం ఖమ్మం జిల్లాలో 70,986 క్వింటాళ్ల వరి విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేశారు. అదేవిధంగా 5 లక్షల ప్యాకెట్ల పత్తి విత్తనాలను అందుబాటులో ఉంచారు. 90 క్వింటాళ్ల మిర్చి విత్తనాలు, 135 క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలు, 1229 క్వింటాళ్ల పెసర విత్తనాలు కూడా రెడీగా ఉన్నాయి. నకిలీ విత్తనాల విక్రయాలు జరగకుండా జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ చర్యలు చేపట్టారు.

**అందుబాటులో ఎరువులు**

ఖరీఫ్‌లో రైతులకు కావలసిన యూరియా, డీఏపీ, ఎంఓపీ, కాంప్లెక్స్, ఎస్ఎస్ పి రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. మొత్తం రెండు లక్షల 24 వేల 819.88 మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీకి అధికారులు సిద్ధం చేశారు.

# తెలంగాణలో డెల్టా ఫండింగ్



- భారీ పెట్టుబడులకు సుముఖం
- అమెరికా పర్యటనలో తెలంగాణ బృందం
- డెల్టా ఎయిర్‌లైన్స్ ఆఫీసులో భేటీ
- తెలంగాణలో వసతులు, సౌకర్యాలపై ప్రజెంటేషన్
- సంతృప్తి వ్యక్తం చేసిన కంపెనీ ప్రతినిధులు
- పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం
- హైదరాబాద్ నుంచి అట్లాంటాకు విమానం
- డైరెక్ట్ ఫ్లైట్ నడపాలన్న మంత్రి కోమటిరెడ్డి
- సరేనన్న డెల్టా యాజమాన్యం

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు డెల్టా ఎయిర్ లైన్స్ సుముఖంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు అననారు. తెలంగాణలో పెట్టుబడులు రాబట్టేందుకు శ్రీధర్ బాబు నేతృత్వంలో అధికార బృందం అమెరికాలో పర్యటించింది. ఈ సందర్భంగా అట్లాంటాలోని డెల్టా ఎయిర్ లైన్స్ కార్యాలయంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ అండ్ సీటీఓ నారాయణన్ కృష్ణకుమార్‌తో మంత్రులు, అధికారులు భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలున్నాయని, ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని మంత్రి శ్రీధర్ బాబు కంపెనీ ప్రతినిధులకు వివరించారు. ప్రజెంటేషన్‌పై సంతృప్తివ్యక్తం చేసిన కృష్ణకుమార్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్, పెట్టుబడుల శాఖ స్పెషల్ సెక్రెటరీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

**అట్లాంటకు నేరుగా విమానసౌకర్యం : కోమటి రెడ్డి**

హైదరాబాద్ నుంచి అట్లాంటాకు నేరుగా విమానం నడపాలని డెల్టా వైస్ ప్రెసిడెంట్ కృష్ణకుమార్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. అమెరికా పర్యటనలో భాగంగా కృష్ణకుమార్‌తో ఆయన సమావేశమయ్యారు. నేరుగా విమానాలు లేకపోవడంతో అమెరికాలో విద్యాభ్యాసం కోసం వచ్చే విద్యార్థులు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన డెల్టా ఎయిర్ లైన్స్ యాజమాన్యం ఈ విషయంలో సుముఖత వ్యక్తం చేసింది.

# చేప మందు ప్రసాదం పంపిణీ

- నాంపల్లిలో పోటెత్తిన జనం
- 36 గంటల పాటు అందజేయనున్న బత్తిన సోదరులు
- తొలిసారి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రసాదం అందజేత

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శనివారం ఉదయం చేపమందు ప్రసాదం పంపిణీ ప్రారంభమైంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, దానం నాగేందర్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి కార్యక్రమాన్ని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రారంభించారు. దివంగత బత్తిన హరినాథ్ గౌడ్ కుమారుడు అమర్నాథ్ గౌడ్, సోదరుడు గౌరీ శంకర్ కలిసి ముందుగా చేప ప్రసాదాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మృగశిర కార్తె సందర్భంగా బత్తిని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 150 సంవత్సరాలుగా చేప మందు పంపిణీ జరుగుతుందన్నారు. చాలా కాలంగా విశ్వాసంతో ప్రజలు వేసుకుంటున్నారని తెలిపారు. అస్తమా, శ్వాస సంబంధిత వ్యాధిగ్రస్తులు ఈ ఫిష్ మెడిసిన్ వేసుకుంటారని, వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈ ప్రసాదం కోసం ప్రజలు వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేప ప్రసాదం కోసం చేపలు ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం రేపటి వరకు కొనసాగనుంది.

# రామోజీరావు మృతిపట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి



ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ...మీడియా రంగంలో విలువలతో కూడిన నూతన ఒరవడికి, ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు రామోజీరావు అని గుర్తుచేసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారుఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కొత్త లోక్‌సభ భేటీకి ఏర్పాట్లు

15 నుంచి సమావేశాలు





- తొలుత కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం
- రెండ్రోజులపాటు సాగనున్న కార్యక్రమం
- కొత్త స్పీకర్ ఎంపిక కూడా అప్పుడే
- మరుసటి రోజు రాష్ట్రపతి ప్రసంగం
- 22న పార్లమెంట్ భేటీ ముగిసే చాన్స్
- 9వ తేదీన అట్టహాసంగా ప్రధాని ప్రమాణస్వీకారం
- ఢిల్లీ పరిసరాల్లో పటిష్ట నిఘా
- పారా మిలటరీ బలగాలతో బందోబస్తు

18వ లోక్‌సభ తొలి సమావేశాలు జూన్ 15న ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారంతో ఈ సెషన్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. రెండు రోజుల పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు కొనసాగిన తర్వాత కొత్త స్పీకర్‌ను ఎంపిక చేయనున్నారు. ఆ తర్వాత మరుసటి రోజు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడతారు. అనంతరం సెషన్ అధికారికంగా ప్రారంభిస్తారు. సమావేశాల నిర్వహణ తేదీలను కొత్త కేంద్ర మంత్రి వర్గం నిర్ణయిస్తుంది. తర్వాత మోదీ తన మంత్రి మండలి సభ్యులను ఉభయ సభలకు పరిచయం చేస్తారు. జూన్ 22న సమావేశాలు ముగిసే అవకాశం ఉంది.

**9న ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం..**

ప్రధాని ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే కేబినెట్ భేటీ అయ్యే అవకాశం ఉంది. భారత ప్రధానిగా వరుసగా మోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈనేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతి భవన్‌లో భద్రత సమీక్ష నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి విదేశీ ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో వారు బస చేసేందుకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆయా చోట్ల ప్రోటోకాల్ కూడా అమలు చేస్తున్నారు. మోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా నోఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించారు. జూన్ 9,10 తేదీల్లో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. పారామోటార్లు, హ్యాంగ్ గ్లైడర్లు, డ్రోన్ , గాలి బుడగలు, రిమోటెడ్ ఎయిర్ క్రాఫ్ట్‌లు ఎగురవేయడాన్ని నిషేధించినట్లు చెప్పారు. ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.